


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

ఆదివారం 14-06-2026 | పేజీలు :08


## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై దాడి: దాయం ఝాన్సీ రాజిరెడ్డి



**తుంగతుర్తి, జూన్ 13 ( విజన్ ఆంధ్ర)**

మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడం బీజేపీ రాజకీయ కుట్రలకు పరాకాష్ట అని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి ఆరోపించారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, బీజేపీ వరుస కుట్రలతో దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బల హీనపరుస్తోందని విమర్శించారు.ఇప్పటివరకు ఓట్ల చోరీకి పాల్పడిన బీజేపీ, ఇప్పుడు ఏకంగా సీట్ల చోరీకి కూడా తెగబడుతోందని ఆమె ఆరోపించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కోల్పోయి బీజేపీ అనుబంధ సంస్థలా వ్యవహరిస్తోం దనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.నిబద్ధత కలిగిన గాంధేయవాది, కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను కుట్రపూరితంగా తిరస్కరించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యగా ఆమె అభివర్ణించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించాలని ఆమె కోరారు.

## "తిప్పర్తి" హత్య కేసు ఛేదన

### ఇద్దరు నిందితుల అరెస్ట్ నిందితుల నుండి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం




**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్ 13 (విజన్ ఆంధ్ర):**
నల్లగొండ జిల్లా, తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశరాజుపల్లి శివారులో ఇటీవల జరిగిన బోథ్ సాయికుమార్ హత్య కేసును జిల్లా పోలీసులు ఛేదించారు.ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ జి. రమేష్ తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం, నల్లగొండ పట్టణానికి చెందిన బోథ్ సాయికుమార్‌తో నిందితుడు ఫుర్ఖాన్‌కు పరిచయం ఉండేది. వ్యాపార అవసరాల కోసం పలుమార్లు డబ్బులు అప్పుగా అడిగినా సాయికుమార్ నిరాకరించడంతో అతనిపై ఫుర్ఖాన్ కక్ష పెంచుకున్నాడు.ఈ క్రమంలో సాయికుమార్ వద్ద ఉన్న బంగారు ఆభరణాలను దోచుకోవాలనే ఉద్దేశంతో హత్యకు పథకం రచించాడు.జూన్ 8న ఫుర్ఖాన్ తన సహచరుడు ఆరిఫ్‌తో కలిసి సాయికుమార్‌ను మద్యం పార్టీ పేరుతో కేశరాజుపల్లి శివారులోని నిర్మాణంలో ఉన్న వెంచర్ ప్రాంతానికి

## 17న నల్గొండకు సీఎం రేవంత్ రెడ్డి

### రూ.14 వేల కోట్ల హ్యాం రోడ్లకు శంకుస్థాపన,లక్ష మందితో భారీ సభ

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, జూన్ 13 (విజన్ ఆంధ్ర)**
ఈనెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా కనగల్ మండలానికి రానున్నారు.14 వేల కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలో నిర్మించనున్న హ్యాం రోడ్లకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం కనగల్ మండల కేంద్రంలో సభాస్థలి,పైలాన్, హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఒకే రోజున ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని రహదారులను డబుల్ రోడ్లుగా మార్చే మొదటి ప్యాకేజీని కనగల్ మండలం ధర్వేశిపురం నుంచి డిండి వరకు నిర్మించే రహదారితో ప్రారంభిస్తున్నామన్నారు.ఆర్ అండ్ బి రహదారులతో పాటు మరో 7 వేల కోట్ల రూపాయలతో గ్రామాల నుంచి మండలాలకు,మండలాల నుంచి జిల్లా కేంద్రాల వరకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో డబుల్ రోడ్లు నిర్మించను న్నా మని తెలిపారు. వీటికి వచ్చే వారం పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారురెండు సంవత్సరాల్లో హ్యాం రోడ్లన్నింటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రోడ్లు ఉంటేనే పరిశ్రమలు, సంక్షేమం వస్తాయని చెప్పారు. గత ఏడాది కాలంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్ర దింపులు జరిపి రిజర్వ్ బ్యాంక్ ద్వారా అప్పుగా నిధులు తీసుకొని రోడ్లు నిర్మిస్తున్నామన్నారు.నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసే ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని హ్యాం రోడ్లు పూర్తయ్యేలోగా అంటే 2028 ఆగస్టు నాటికి పూర్తి



చేస్తామన్నారు. దీని ద్వారా జిల్లాలో రెండు పంటలకు సాగునీరు అందుతుందని, ఇది తన కల ప్రాజెక్టు అని చెప్పారు. ఏఆర్పి కాలువల లైనింగ్‌కు 450 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని,ఈ శంకుస్థాపన కూడా అదే రోజు ఉంటుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్మించే హ్యాం రోడ్లను 34 ప్యాకేజీలుగా విభజించి 6300 కిలోమీటర్ల రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నామని వెల్లడించారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో తాగునీటి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించామని,ఈ పనులకు కూడా సీఎం కనగల్‌లోనే శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.ఈ సంవత్సరం నల్గొండ నియోజకవర్గంలో 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించామని,జిల్లా వ్యాప్తంగా 1800 కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు.కేంద్ర సీఆర్ఎఫ్ నిధుల ద్వారా నల్గొండ నుంచి ధర్వేశిపురం వరకు స్ట్రెయిట్ రోడ్ నిర్మాణం చేపట్టామని,కనగల్ జంక్షన్ అభివృద్ధిని కూడా హ్యాం రోడ్లలో చేర్చామన్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే మంజూరైందని, దీని పక్కనే బుల్లెట్ ట్రైన్ డీపీఆర్ కూడా , (మిగతావార్త 2వ పేజీలో )

## నల్గొండను బత్తాయి సాగులో దేశానికే ఆదర్శంగా నిలుపుతాం

### పంట మార్పిడిపై రైతులు దృష్టి పెట్టాలి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్ 13 (విజన్ ఆంధ్ర)**
రైతుల ఐక్యత,పరస్పర సహకారం,ప్రభుత్వ మద్దతుతో నల్గొండ జిల్లాను బత్తాయి సాగులో దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సిట్రస్ సెమినార్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు.నల్గొండ పేరు వినగానే బత్తాయి గుర్తుకొస్తుందని,జిల్లాలో గతంలో 4 లక్షల ఎకరాల్లో బత్తాయి సాగు జరిగేదని, కాలక్రమేనా వివిధ కారణాల వల్ల అది 40 వేల ఎకరాలకు తగ్గడం బాధాకరమన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా రైతులు కూడా మారాల్సిన అవసరం ఉందని, ఎప్పుడూ వరిపైనే ఆధారపడకుండా బత్తాయి లాంటి పంటలు,ఇతర ఉద్యాన పంటలను సాగు చేయాలని సూచించారు.పంట మార్పిడిపై తప్పనిసరిగా దృష్టి సారించాలని,ఈ విషయంలో రైతులకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం వివిధ పంటలు సాగు చేసే రైతులకు సహకారం అందిస్తున్నదని, ముఖ్యంగా వరి పండించిన రైతులకు మద్దతు ధర కల్పించడంతో పాటు సన్న ధాన్యానికి క్వింటాలుకు



500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్నామన్నారు.బత్తాయికి పేరు ప్రఖ్యాతులు గాంచిన నల్గొండ జిల్లాలో తిరిగి బత్తాయిని ఎక్కువ మొత్తంలో సాగు చేయాల్సిన అవసరం ఉందని,బత్తాయి ఆరోగ్యపరంగా కూడా మనిషికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉద్యాన పంటల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి అంతర్జాతీయ స్థాయి ఫ్రూట్ మార్కెట్‌కు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులు పంట మార్పిడితో పాటు ఉద్యాన పంటలను సాగు చేయాలని, నల్గొండ జిల్లాలో బత్తాయి సాగుకు పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు.అవసరమైతే హైదరాబాద్‌లో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి సిట్రస్‌ను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో,రైతుల సమస్యలు, భవిష్యత్తు అవకాశాలు, ఆధునిక సాగు (మిగతావార్త 2వ పేజీలో )

## పోచంపల్లి అభివృద్ధికి సహకరించాలి

**భూదాన్ పోచంపలి, మే 13 (విజన్ ఆంధ్ర)**



పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన భారత లవ కుమార్ శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు తనపై నమ్మకం తో మరోసారి మున్సిపల్ పట్టణ శాఖ అధ్యక్షునిగా నియమించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు పార్టీకి బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు పోచంపల్లి పలు అభివృద్ధి విషయాలపై చర్చించినది. పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు వారికి పార్టీ అభివృద్ధి కొరకు పార్టీ పటిష్టత కొరకు పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా పనిచేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు రాఘవ రెడ్డి మరి నరసింహారెడ్డి (మిగతావార్త 2వ పేజీలో )

## స్వర్ణ గిరిలో జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు

**భువనగిరి జూన్ 13(విజన్ ఆంధ్ర):**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ సమీపంలోని స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి సేవా కార్యక్రమాలను ఘనం గా నిర్వహించారు.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శ నాన్ని చేయించడం జరిగింది.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పిం చారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదిమధ్యాంత రహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదం గ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీలు కల్పించాలి

**నకిరేకల్, జూన్ 13(విజన్ ఆంధ్ర ):**



ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారాలపై ప్రత్యేక రాయితీలు కల్పించాలని కోరుతూ శనివారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టు కుటుంబాలు పెరుగుతున్న విద్యా ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మొదటి విద్యార్థికి 75 శాతం, రెండో విద్యార్థికి 50 శాతం, మూడో విద్యార్థికి 30 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. అలాగే విద్యా సామగ్రిపై కూడా ప్రత్యేక రాయితీలు అందించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపై స్పందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం, ఈ అంశాన్ని జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల సతీష్, నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు సతీష్, మండల అధ్యక్షుడు బెల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి గడగోజు రవీంద్రాచారి, ఉపాధ్యక్షుడు తూడి మోహన్, కోశాధికారి గోపి, కార్యదర్శి నరసింహ, సహాయ కార్యదర్శి నిమ్మల సైదులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాజు, గోవర్ధన్, చందు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతుల కోసం ప్రత్యేకమైన డిజిటల్ నైపుణ్యాల శిక్షణ


**భువనగిరి, జూన్ 13(విజన్ ఆంధ్ర):**




మహిళా రైతులకు డిజిటల్ వ్యవసాయ సలహా సేవలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా "జెండర్ రెస్పాన్సివ్ డిజిటల్ స్కిల్స్ ట్రైనింగ్: ఎనేబ్లింగ్ యాక్సెస్ టు డిజిటల్ అడ్వైజరీ టూల్స్ ఫర్ మోర్ ఉమెన్" అంశంపై మాస్టర్ ట్రైనర్ శిక్షణ కార్యక్రమం భువనగిరిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్యాబి ఇంటర్నేషనల్ , నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ , హైదరాబాద్,పీస్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి.తెలంగాణ రాష్ట్రంలోని 1000 మంది మహిళా రైతులకు డిజిటల్ వ్యవసాయ పరిజ్ఞానం చేరవేసే లక్ష్యంతో డిజిటల్ సఖీలను మాస్టర్ ట్రైనర్లుగా తీర్చిదిద్దేందుకు ఈ శిక్షణ నిర్వహించినట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు మంజరి అగ్రి డిజిటల్ టూల్స్ కోఆర్డినేటర్, ప్లాంట్‌వైజ్ ప్లస్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు డిజిటల్ నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు డిజిటల్ సాధనాల వినియోగంలో ఎదుర్కొంటున్న అడ్డంకులను అధిగమించి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.డా. కె. నరేష్ అకాడమిక్ అసోసియేట్, జెండర్ స్టడీస్ "భారత్ విస్తార్–ఏఐ" డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ అగ్రికల్చర్ పై ప్రత్యేక సదస్సు నిర్వహించి రైతులకు డిజిటల్ సేవల ద్వారా అందే ప్రయోజనాలను వివరించారు.శిక్షణలో డిజిటల్ టూల్స్ ప్రాథమిక అంశాలు, మహిళల డిజిటల్ ప్రాప్యతలో ఉన్న సవాళ్లు, డిజిటల్ సమాచార వినియోగం, సి ఏ బి ఐ డిజిటల్ అడ్వైజరీ టూల్స్, ఆన్‌లైన్ భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పాల్గొనేవారితో రోల్ ప్లే కార్యక్రమాలు నిర్వహించి ప్రయోగాత్మకమైన శిక్షణ అందించారు.పీస్ సంస్థకు చెందిన కె. అరుణ, కె. నిమ్మయ్య మరియు వారి బృందం కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమం ద్వారా డిజిటల్ సఖీలు మాస్టర్ ట్రైనర్లుగా మరింత సామర్థ్యాన్ని పెంపొందించుకొని తెలంగాణలో మహిళా రైతుల డిజిటల్ సాధికారతకు తోడ్పడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## గ్రామపంచాయతీల్లో "వాష్ రూమ్" ల కొరత

**శాలిగౌరారం, జూన్ 12 (విజన్ ఆంధ్ర):**




మండలంలో నూతనంగా నిర్మించిన కొన్ని గ్రామపంచాయతీ భవనాలు మినహా, మిగతా అనేక గ్రామపంచాయతీలలో వాష్‌రూమ్‌లు లేకపోవడం ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. గ్రామస్థుల సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజూ గ్రామపంచాయతీ కార్యాలయాలకు వచ్చే ప్రజలు కనీస మరుగుదొడ్డి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులు సమావేశాలు నిర్వహించే సమయంలో కూడా ఈ సమస్య స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు తెలుస్తోంది.అదేవిధంగా జిల్లా, మండల స్థాయి ఉన్నతాధికారులు గ్రామపంచాయతీలను సందర్శించినప్పుడు కూడా మరుగుదొడ్డి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం.ప్రభుత్వం గ్రామాభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కనీస వాష్‌రూమ్ సౌకర్యాలు లేకపోవడం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు."స్వచ్ఛ భారత్ -- స్వచ్ఛ తెలంగాణ" లక్ష్యాల సాధనలో భాగంగా గ్రామస్థాయిలోనే పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో తక్షణమే వాష్‌రూమ్‌ల నిర్మాణానికి నిధులు కేటాయించి సమస్యను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## 17న నల్గొండకు సీఎం రేవంత్ రెడ్డి

సిద్ధమవుతోందని చెప్పారు.ముఖ్య మంత్రి సభకు సుమారు లక్ష మంది ప్రజలు హాజరవుతారని అంచనా వేశారు .సభను విజయవంతం చేసేందుకు ట్రాఫిక్,తాగునీరు, టెంట్లు, వాహనాలు,లైటింగ్,లైవ్ టెలికాస్ట్ వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికా రులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ,రైతు భరోసా, మహి ళ లకు వడ్డీలేని రుణాలు, ఉచిత బస్సు,విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం,ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు.కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్,జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి,డీపీఓ శంకర్ నాయక్,డీఎస్పీ శివరాం రెడ్డి,ఆర్ అండ్ బి డీఈ గణేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నల్గొండను బత్తాయి సాగులో దేశానికే ఆదర్శంగా నిలుపుతాం



పద్ధతులు, మార్కెటింగ్,ఎగుమతులు తదితర విషయాలపై ఆలోచిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బత్తాయిలో అనేక కొత్త రకాల వంగడాలు వచ్చాయని,ఇవి రైతులకు ప్రయోజనకరంగా ఉంటాయన్నారు.నల్గొండ బత్తాయికి ఎప్పటి నుంచో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని,రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా,రైతు బీమా,మహిళలకు రుణాలు వంటి సౌకర్యాలు కల్పిసు ్తన్నదని చెప్పారు.అనంతరం రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ అమిత్ రెడ్డి తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డి. రాజి రెడ్డి,రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి,చెవిటి వెంకన్న,పావని రెడ్డి,ఉద్యాన శాఖ రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లా అధికారులు,అభ్యుదయ రైతులు,బత్తాయి రైతులు పాల్గొన్నారు.అనంతరం మంత్రి ఆడిటోరియం ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లను ప్రారంభించారు.

## పోచంపల్లి అభివృద్ధికి సహకరించాలి

కొట్టం కరుణాకర్ రెడ్డి దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంక టేశంగోరంటి శ్రీనివాస్ రెడ్డి జూలూరు సర్పంచిగా కాసుల అంజయ్య, మున్సిపల్ కౌన్సిలర్ సూరపెల్లి రాధిక రమేష్ రావుల జంగయ్య దేవరాయ కుమార్ జినకల స్వరూప యాదగిరి సయ్యద్ అజాజ్ తాటి నరసింహ కొంగర వెంకటేశం జినుకల జయ సూర్య గంజి నరేందర్ వేణు గౌడ్ రాజు పోచయ్య శ్రీకాంత్ పాల్గొన్నారు.

## "తిప్పర్తి" హత్య కేసు ఛేదన

తీసుకెళ్లాడు.అక్కడ మద్యం సేవించిన అనంతరం జరిగిన గొడవలో సిమెంట్ రాయితో తలపై బలంగా దాడి చేయడంతో సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.హత్య అనంతరం మృతుడి వద్ద ఉన్న బంగారు తాయెత్తు, చెవి కమ్మ, ముక్కుపుడక, సెల్‌ఫోన్‌ను తీసుకుని పరారైన నిందితులు విజయవాడకు వెళ్లి బంగారాన్ని విక్రయించేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి విజయవాడలో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుంచి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో సీఐ రాఘవరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఛేదించింది. కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

**చిలుకూరు, జూన్ 13 ( విజన్ ఆంధ్ర )**

చిలుకూరు మండల కేంద్రంలో గుండెపోటుతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. బాలె బోయిన మహేష్ ( 24 ) శనివారం ఉదయం తనకు నీరసంగా ఉందని కుటుంబ సభ్యులకు తెలపగా ఆసుపత్రికి తరలిస్తుండగా ఒక్కసారిగా ఉప్పకూలిపోయాడు. అతనిని వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో చేతికి అంది వచ్చిన కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీ రుగా విలపిస్తున్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రారంభోత్సవానికి నోచుకోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్

భువనగిరి జూన్ 13(విజన్ ఆంధ్ర):



వీధి వ్యాపారస్తులతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను ప్రారంభోత్సవం చేస్తామని టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. భువనగిరి పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పట్టణంలో రోడ్డు వెంట ఉన్న వీధి వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని, గొప్ప ఆలోచనతో వెజ్ అండ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అన్ని వసతులతో నిర్మించడం జరిగింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడిచిపోయిన కూడా ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం,నిర్మించిన భవనంలోని ఎలక్ట్రికల్ వైర్లు మరియు ప్రహారికి నిర్మించిన గ్రిల్స్ ను కట్ చేసి మరి దొంగలించిన వస్తువుల విలువ సుమారు 25 లక్షల రూపాయలు అని మున్సిపల్ కమిషనర్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసి వారం రోజులు గడుస్తున్నా కానీ ఇప్పటివరకు భువనగిరి శాసనసభ్యులు అతని క్యాంపు కార్యాలయ ఆవరణలోనే ఉన్నా కూడా మార్కెట్ను పరిశీలించకపోవడం మరియు దానిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తూ ఉంటే భువనగిరి పట్టణం పై అతనికి ఉన్న ప్రేమ నామ మాత్రమే అని భువనగిరి పట్టణ ప్రజలకు అనిపిస్తుందని అన్నారు . శనివారం బిఆర్ఎస్ పట్టణ నాయకులు మార్కెట్ లో ఏమేమి పోయాయో చూడడానికి మార్కెట్ తాళాలు తీయమని అధికారులను అడగగా వారు మా దగ్గర తాళాలు లేవు అని తెలియజేయడం జరిగింది కానీ కాంట్రాక్టర్ గతంలోనే తాళాలను అధికారులకు అప్పగించారని సమాచారం , అదేవిధంగా ఎమ్మెల్యే నెల రోజుల్లోపు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను రెండు సంవత్సరాల కింద ప్రారంభోత్సవం చేసి ఉంటే ప్రజల సొమ్ముతో నిర్మించిన భవనంలో ఎలాంటి దొంగతనాలు జరిగి ఉండేవి కావు అని, కావున ఎమ్మెల్యే కావాలనే గత ప్రభుత్వంలో మార్కెట్ను నిర్మించారు కాబట్టి మాజీ ఎమ్మెల్యే కి పేరు వస్తుందని ప్రారంభోత్సవానికి కాలయాపన చేయడం వల్ల ఇలాంటి నష్టాలు జరుగుతున్నాయి అని స్థానిక శాసనసభ్యులు కుంభం సొంత నిధులతో పోయిన వస్తువులను తిరిగి పొందపరిచి నెలరోజుల సమయంలో ప్రారంభోత్సవం చేయాలని ,చేయని యెడల పట్టణంలోని వీధి వ్యాపారస్తులని తీసుకొని వచ్చి వారి చేత ప్రారంభోత్సవం చేపియడం జరుగుతుందని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కిరణ్ కుమార్ , రచ్చ శ్రీనివాసరెడ్డి, మరియు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు , నాయకులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ విద్యను ప్రభుత్వ బడిలో అందిస్తున్నాం

మోతె, జూన్ 13 విజన్ ఆంధ్ర



మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో కార్పొరేటు పాఠశాల విద్యకు ఏమాత్రం తగ్గకుండా అత్యుత్తమ స్థాయి విద్యను ప్రభుత్వ బడిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని రావిపహాడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా య ులు అన్నారు. ఇప్పటివరకు 65 మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నాము . పాఠశాలను సమాజంలో భాగంగా చేసి పాఠశాలకు తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాలను నెలకోల్పాము. కేవలం చదువులే కాకుండా లైబ్రరీ పఠనం చిత్రలేఖనం జీకే ఆటలు, వ్యాయామం, సాంస్కృతిక కార్యక్రమాలు క్షేత్ర పర్యటనలతో ఆహ్లాదకరమైన అభ్యసన వాతావరణాన్ని కల్పిస్తున్నాం. ఈ వేసవి సెలవుల్లో 90 మంది దాతల ద్వారా 1 లక్ష రూపాయలు సేకరించి పాఠశాల స్వాగత ద్వారం ఏర్పాటు చేయడమే కాకుండా, తరగతి గదులు వరండాలలో చిత్రపటాలు మ్యాపులు బొమ్మలు వేయించి పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాము. బడిబాటలో భాగంగా గ్రామంలో ప్రతి ఇల్లు తిరిగి ప్రీ ప్రైమరీ గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాం. విద్యార్థులకు నాణ్యమైన ఉత్తమ విద్య అందించే బాధ్యత మాది. మాపై నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయాలనిఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్ప్రాథమిక పాఠశాల రావిపహాడ్ నాయకపు పరమేష్ కోరుతున్నారు.

## వృద్ధులకు షట్టర్ల పంపిణీ

శాలిగౌరారం, జూన్ 13 (విజన్ ఆంధ్ర):



శాలిగౌరారం మండలంలోని బాలిశెట్టి గూడెం గ్రామంలో పేద వృద్ధులకు షద్దర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కీర్తిశేషులు మిరియాల సత్తయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు మిరియాల అశోక్, కోడలు ధనలక్ష్మి ఆర్థిక సహకారంతో 60 మంది నిరుపేద వృద్ధులకు షద్దర్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్హెచ్ఆర్సి జాతీయ కార్యదర్శి, స్పెషల్ టీం సభ్యులు విపూరి పరాంకుశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై డి. సైదులు, గౌరవ అతిథిగా సర్పంచ్ గుజిలాల శేఖర్బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బట్ట యశోద, గంధమల్ల నాగేష్, ఎన్హెచ్ఆర్సి సభ్యులు తులా వెంకటేశ్వర్లు, బల్లెం నవనీత్, బల్లెపల్లి సైదులు, వేముల యాదయ్య, సిరిపంగి రఘు, నార్కపల్లి పరమేశ్తో పాటు గ్రామ యువకులు, ప్రజలు హాజరయ్యారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ ఐడెంటి కార్డు అందజేత

బీబీనగర్, జూన్ 13 ( విజన్ ఆంధ్ర ):



బీబీనగర్ మండల కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ ఐడెంటి కార్డు ను బీబీనగర్ మండల సిఐ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా మండల కెమిస్ట్రీ అసోసియేషన్ అధ్యక్షులు పడకంటి శ్రీనివాస్ గారికి అందజేసారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రెడ్ క్రాస్ చేపట్టబోయే సేవా కార్యక్రమాలలో తాను కూడా పాల్గొంటానని అన్నారు. విద్యార్థి విద్యార్థులు,డ్రగ్స్, మాదకద్రవ్యాలు,లాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. యువత కోసం రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ డా.శేక్.హమీద్ పాశ, బీబీనగర్ మండల రెడ్ క్రాస్ సభ్యులు మంచాల అనిల్ కుమార్, బక్కన్న నరసింహ, మంచాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

బీబీనగర్, జూన్ 13 ( విజన్ ఆంధ్ర ):



బీబీనగర్ మండలం చిన్న రావులపల్లి గ్రామంలో కాసుల సురేష్ కూతురికి అనారోగ్యం అయినందువల్ల భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ పెట్టుకోవడం జరిగింది బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి చేతుల మీదుగా కాసుల సురేష్ కి 20,000 రూపాయలు చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో అంబెపు బాలరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామశాఖ అధ్యక్షులు సారజీ కిట్టు యాదవ్ఉపాధ్యక్షులుబక్కన నరసింహ జనరల్ సెక్రటరీ గండయ్య పాలకవర్గ సభ్యులు .గూదే వెంకటేష్, మొగిలి పాక ఉప్పలమ్మ, మీసాల బాలరాజ్ మొగిలి పాక నరసింహ, అంబెపు భాను బెజ్జం కృష్ణ, నీరుడు దశరథ, వడకల ధనంజూ పాల్గొన్నారు.

## సర్కారు వైద్యానికే జైకొట్టిన వైద్యాధికారిణి!

పెన్పహాడ్, జూన్ 13 ( విజన్ ఆంధ్ర ):



ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతూ, తోటి వైద్యుల సేవలపై పూర్తి విశ్వాసంతో ఒక ప్రభుత్వ వైద్యాధికారే స్వయంగా తను పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ చేయించుకుని ఆదర్శంగా నిలిచారు. పెన్పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అనాజిపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గా సేవలందిస్తున్న డాక్టర్ చిప్పలపల్లి అనూష శనివారం పెన్పహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఇమాంపేట నివాసి అయిన డాక్టర్ అనూషకు ఇది మొదటి కాన్పు. సాధారణంగా ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు పరుగులు తీసే ఈ రోజుల్లో.. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న నాణ్యమైన వైద్య సదుపాయాలు, తోటి సిబ్బంది నైపుణ్యాన్ని నమ్మి ఆమె ఇక్కడే చేరడం విశేషం. పుట్టిన బాబు 2.5 కిలోల బరువుతో పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని వైద్యులు తెలిపారు. కాన్పు అయిన వెంటనే బాబుకు తొలి టీకాలు వేసి, తల్లిపాలు ఇప్పించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని పెన్పహాడ్ వైద్యాధికారి డాక్టర్ రాజేష్ సగర్వంగా తెలిపారు. డాక్టర్ అనూష భర్త డాక్టర్ డి. కార్తీక్ కూడా నల్గొండ జిల్లా పాములపాడు పరిధిలోని ఆగమోత్కూరు సబ్సెంటర్లో ఎం.ఎల్.హెచ్.పి గా విధుల్లో ఉన్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో ఉన్న అపోహలను పటాపంచలు చేస్తూ, తమ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులే ఇక్కడ డెలివరీ చేయించుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వైద్య దంపతుల నిర్ణయం ప్రభుత్వ వైద్య రంగానికి గర్వకారణంగా నిలిచింది.

## జర్నలిస్టుల సంఘ నాయకులకు ఎమ్మెల్యే సన్మానం

నకిరేకల్, జూన్ 13(విజన్ ఆంధ్ర ):



ఇటీవల ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) నకిరేకల్ మండల కమిటీ సభ్యులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షుడిగా బెల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా గడగోజు రవీంద్రాచారి, ఉపాధ్యక్షుడిగా తూడి మోహన్, కోశాధికారిగా గోపి, కార్యదర్శిగా నరసింహ, సహాయ కార్యదర్శిగా నిమ్మల సైదులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నాగార్జునరెడ్డి, రాజు, గోవర్ధన్, చందు ఎన్నికైన సందర్భంగా వారిని అభినందించారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేపాల సతీష్,నియోజకవర్గ అధ్యక్షులు చెరుకు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక

ఆత్మకూర్(ఎం) జూన్ 13 (విజన్ ఆంధ్ర)



పోతిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు మంచొజు అమరేంద్ర చారి ఉపాధ్యక్షులు ఇంద్రాల బిక్షం ప్రధాన కార్యదర్శి జక్కు స్కైలాబ్ రెడ్డి కోశాధికారి ఎల్లబోయిన రమేష్ గౌరవ సలహాదారులు కడకంచి రామ నర్సయ్య కార్యవర్గ సభ్యులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి నాగుల దేవేందర్ మెట్టు భాస్కర్ రెడ్డి మెట్టు అంతిరెడ్డి మక్తాల ఐలయ్య ఎర్ర జనార్దన్ రెడ్డి కవిడే ఐలయ్య ఇంద్రాల రాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు మాజీ ఉప సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వార్డు మెంబర్లు మాజీ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లను మంజూరు చేయాలి

**గుండాల, జూన్ 13 (విజన్ ఆంధ్ర):**



రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు వెంటనే మంజూరు చేయాలని, లబ్ధిదారుల ఎంపికను గ్రామ సభల ద్వారా పారదర్శకంగా నిర్వహించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని నూనెగూడెం గ్రామ పంచా యతీ కార్యదర్శి ప్రియాంకకు వార్డు సభ్యులు తూనం సతీష్, బొంత లావణ్య, జిట్ట మల్లేష్‌లతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భం గా మద్దెపురం రాజు మాట్లాడుతూ, జూన్ 2న ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పింఛన్లు అందజేస్తామని ప్రభుత్వం ప్రచారం చేసి మాట తప్పిందన్నారు. ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి గ్రామ సభల ద్వారా అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ. 2,500, నిరుద్యోగ యువతకు, ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 3,000, గొల్లకురుమలకు ఆర్థిక సాయం హామీలు ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు. పేదలు ఇళ్లు, ఇంటి స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డు ల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ సా మగ్రి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభు త్వం అందించే ఆర్థిక సహాయాన్ని రూ. 10 లక్షలకు పెంచాలని డి మాండ్ చేశారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని, కొత్తపింఛన్లు, రేషన్ కార్డులను అర్హులకుతక్షణమే మంజూరు చేయాలని ఆయన కోరారు.

## మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

**గరిడేపల్లి, జూన్ 13: విజన్ ఆంధ్ర**



మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను గరిడేపల్లి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడియం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, బడుగు లింగయ్య యాదవ్ సామాజిక న్యాయం, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు చోటుచేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బడుగు లింగయ్య యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్‌ను పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రధాని సైదులు, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, హుజూర్‌నగర్ మల్సూర్ హాలీ అలీ నియోజకవర్గ నాయకులు పెండెం వెంకట రాములు, షేక్ రాజమహమ్మద్, బండ్ల గోపాల్, మామిడి కాశి అంజయ్య, పెండెం వినోద్, పెండెం శంకర్, పెండెం శ్రీను, పెండెం ధనయ్య, రెబ్బ శివ, ఆదం, పిట్ట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నడిగూడెం, జూన్ 13 (విజన్ ఆంధ్ర):**



ఇటీవల మరణించిన తన పాఠశాల మిత్రుని కుటుంబానికి తామంతా ఉన్నామంటూ 2005వ సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని నడిగూడెం గ్రామానికి చెందిన కుంభం సాయిలు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దాదాపు 20 సంవత్సరాల క్రితం తమతో కలిసి చదువుకున్న మిత్రుడు ఇక లేడనే వార్త వారిని కలచివేసింది. సాయిలు మరణంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడిందని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు వెంటనే స్పం దించారు. తమ వంతు బాధ్యతగా 2005 పదవ తరగతి బ్యాచ్ మిత్రులంతా కలిసి రూ. 25 వేల రూపాయలు. నగదును సేకరించి, బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మిత్రుడు దూరమవ్వడం బాధాకరం. కానీ వారి కుటుంబానికి మేమున్నామనే నమ్మకాన్ని ఇవ్వడమే మా ప్రయత్నం. కేవలం ఈ ఆర్థిక సహాయమే కాకుండా, భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2005 నాటి పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మరణించిన మిత్రుని కుటుంబానికి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో స్పందించి సహాయం చేసిన మిత్రులందరినీ సాయిలు బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

## మీ పిల్లల భవిష్యత్తుకు భరోసా మాది...

**నేరేడుచర్ల, జూన్ 13( విజన్ ఆంధ్ర)**



పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఆచార్య జయశంకర్ బడిబాట ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నేరేడుచర్ల మున్సిపాలిటీ ఆవాస ప్రాంతాల్లో నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్, యారవ లక్ష్మి మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని, సద్వినియోగం చేసుకునేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ ఎం నాగమణి లాల్ సాహెబ్ పి శ్రీను స్థానికులు గజ్జల కోటేశ్వరరావు,మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్స్ ఫోటో కాంటెస్ట్‌లో మెడల్ సాధించిన చిన్నారి 'తుర్వికృతిక'

**నడిగూడెం, జూన్ 13 (విజన్ ఆంధ్ర):**



ట్రా యో కిడ్స్ కాంటెస్ట్ వారు ఆన్‌లైన్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన "కిడ్స్ ఫోటో కాంటెస్ట్ సీజన్ 31" లో నడిగూడెం గ్రామానికి చెందిన చిన్నారి తుర్వి కృతిక మెడల్, సర్టిఫికెట్ సా ధించి ప్రతిభ చాటింది. గ్రామానికి చెందిన బుస్సా మహేష్,సులోచ నల మనవరాలు, గెల్లా సంగమేశ్ – దివ్యశ్రీ ల కుమార్తె అయిన మూడు నెలల చిన్నారి తుర్వి కృతిక ఆన్‌లైన్ పోటీల్లో రెండు విభాగాల్లో ఈ ఘనత సాధించింది. 1 ?బెస్ట్ క్లిక్, 2 ?లిటిల్ మెర్మైడ్ ఫోటో కేటగిరి, లలో మెడల్ సాధించింది, ఈ సందర్భంలో తొలి ప్రయత్నంలోనే జాతీయ స్థాయి ఆన్‌లైన్ పోటీల్లో మెడల్, ధ్రువపత్రాలు సాధించడం పట్ల చిన్నారి నానమ్మ, తాతయ్య గెల్లా లక్ష్మీ – శ్రీధర్ కుమార్, సాయి సంతోష్‌లతో పాటు బంధువులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మూడు నెలల చిన్నారి కృత్తిక భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

**చింతపల్లి, జూన్ 13 (విజన్ ఆంధ్ర):**



ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన అత్యాచార యత్నం ఘటనపై విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా గోరక్ష ప్రముఖ్ గుర్రం వెంకట రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతపల్లి మండలం కుర్మేడు గ్రామం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నార ులపై జరుగుతున్న లైంగిక దాడులు సమాజాన్ని కలవరపరుస్తున్నాయని అన్నారు. బాధిత బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, నిందితుడికి ఎలాంటి అండదండలు లేకుండా చట్ట ప్రకారం శిక్ష పడేలా చూడాలని కోరారు. బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సాయం అం దించడంతో పాటు చిన్నారి విద్య, వైద్యం, కుటుంబ భద్రతకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుం బానికి న్యాయం జరిగే వరకు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు మరియు హిందూ సం ఘాల ప్రతినిధులు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

### నడిగూడెంలో గురుకుల విద్యార్థులతో మానవహారం, ప్రతిజ్ఞ

**నడిగూడెం, జూన్ 13 ( విజన్ ఆంధ్ర ):**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నడిగూడెంలో డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ చింతల పాటి వాణి, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, సర్పంచ్ దున్న శ్రీనివాస్ పాల్గొని మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలనను సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ముందుకురావాలని సూచించారు. భావి భారతనిర్మాణానికియువత కీలక మని, ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి జీవితం లో ఒక స్పష్టమైన లక్ష్యాన్నిఎంచుకుని దాని సాధనకు కృషి చేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమం ముగింపులో డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉంటా మని పాల్గొన్న విద్యార్థులు, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం ద్వారా యువతలో మాదకద్రవ్యాల దుష్ప్ర భా వాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

## 1 టీచర్ పోస్టుకు, 1 ఆయా పోస్ట్ కు 52 దరఖాస్తులు

**నడిగూడెం, జూన్ 13 ( విజన్ ఆంధ్ర ):**



మండల పరిధిలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల–2లో నూతనంగా మంజూరైన ప్రీ–ప్రైమరీ తరగతుల నిర్వహణ కోసం చేపట్టిన టీచర్, ఆయా పోస్టుల భర్తీకి విశేష స్పందన లభించింది. ఒక టీచర్ పోస్టుకు 34, ఒక ఆయా పోస్టుకు 18 దరఖాస్తులు అందినట్లు మండల విద్యాధికారి వనం సత్యనారాయణ,విడుదల చేసిన ప్రకట నలో తెలిపారు. అందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కోసం సంబంధిత వివరాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపినట్లు ఆయన వెల్లడించారు. ఎంపిక ప్రక్రియ పూర్తైన వెంటనే తుది ఎంపిక జాబితాను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## నూతన కార్యవర్గ ఎన్నిక

**సూర్యాపేట, జూన్ 13 (విజన్ ఆంధ్ర)**



పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికను శనివారం పట్టణంలోని పద్మశాలి భవనంలో చేపట్టారు. జిల్లా అధ్యక్షులు గౌగుల నాగరాజు, కార్యదర్శి కొప్పుల బక్కయ్య, ఉపాధ్యక్షులు ఎన్ గంగ రాజు, నరేందర్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు శేరిక, సంయుక్త కార్యదర్శులు రావుల నరేందర్, గుగులోతు రమేష్, సింగం శ్రీధర్, జేషన్ రాజ్, నిర్వహణ కార్యదర్శులు ఎస్ కె సోందు, నెహ్రూ, కోశాధికారి సంతోష్, మీడియా కన్వీనర్ మధు, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కృషి చేస్తానని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మామిడి స్వాతి, గౌరవ అధ్యక్షులు డి నవీన్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు బి అశోక్ సూర్యాపేట, కార్తీక్ రెడ్డి కోదాడ, చింత సురేష్ తుంగతుర్తి, సైదా నాయక్ హుజూర్నగర్, ఈసీ మెంబర్స్ జానయ్య, తిరుపతి, లింగయ్య,సురేష్,రాజు,శ్రీనాథ్, రామారావు,మహేష్,ప్రవీణ్, గోపి, రాజశేఖర్,నాగమణి,యాకూబ్ బాబా,నరసింహ, వనం నరేష్, కొనకంచి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల లింగయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు..

**సూర్యాపేట, జూన్ 13:(విజన్ ఆంధ్ర)**



మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ కు ఆయురారోగ్యాలు కలగాలని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో 41 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డిల్లీ పావని ఉపేందర్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పావని ఉపేందర్ మాట్లాడుతూ, బడుగుల లింగయ్య యాదవ్ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బడుగుల లింగయ్య యాదవ్ మరింత సేవ చేసేలా భగవంతుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ బడుగుల యశ్వంత్, పాల్గొన్నారు.

## చలో రాజ్ భవన్‌లో పాల్గొన్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

**కేతేపల్లి, జూన్ 13 (విజన్ ఆంధ్ర)**




చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నీట్ 22 లక్షల మంది విద్యార్థులు రాసినటువంటి నీట్ పరీక్షను కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని వెంటనే రాజీనామా చేయించాలని విద్యార్థులకు న్యాయం చేయాలని తెలంగాణఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో చలో లోక్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది జాతీయ అధ్యక్షుడు వినోద్ జాకారి కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రశ్న పత్రాలు లీగేజ్ పై భారీ ఎత్తున నిరసన తెలపడం జరిగింది కేంద్ర మంత్రిని వెంటనే తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని లోక్భవన్ ముట్టడిలో భాగంగా డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో. ఎన్ఎస్ యూఐ ఎన్ ఎస్ యుఎస2నాయకులు బైరు ప్రసాద్, దుర్గం జగదీష్, నారగోని నిఖిల్, శివ, సాయి, రామవత్ సేవ నాయక్, శిరీశాల వెంకట్, మహేష్ పాల్గొన్నారు.

## అర్వపల్లి బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**తుంగతుర్తి, జూన్ 13: ( విజన్ ఆంధ్ర )**



ఈ నెల 15వ తేదీ సోమవారం అర్వపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్లు, డిజిటల్ సభ్యత్వ ఇన్‌చార్జీల సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు.మాజీ శాసనసభ్యులు కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగే ఈ సమావే శానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర బీఆర్ఎస్ కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, నియోజకవర్గ సభ్యత్వ ఇన్‌చార్జి యలగందుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.ప్రతి గ్రామం నుంచి నియమితులైన బూత్ లెవెల్ ఏజెంట్లు, డిజిటల్ సభ్యత్వ ఇన్‌చార్జీలు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని సీతయ్య కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.వర్షాకాలం ప్రారంభమై దాదాపు 20 రోజులు గడిచినా వ్యవసాయ శాఖ ప్రణాళికలపై స్థానిక ఎమ్మెల్యే గానీ, జిల్లా మంత్రి గానీ సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు గోపగాని రమేష్, సర్పంచులు ఎల్లయ్య, నాగమల్లు, వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

## టైరు పేలి బోల్తాపడిన కారు..నలుగురికి గాయాలు..

**కోదాడ, జూన్ 13 (విజన్ ఆంధ్ర):**



సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని ఎన్‌హెచ్-65 జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. కారు టైరు అకస్మాత్తుగా పేలిపోవడంతో అదుపుతప్పి బోల్తాపడిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు కోదాడ మండలం చిమిర్యాల క్రాస్‌రోడ్ సమీపానికి చేరుకోగానే ప్రమాదానికి గురైంది. ప్రయాణిస్తున్న సమయంలో కారు ముందువైపు టైరు ఒక్కసారిగా పేలిపోవడంతో వాహనం అదుపుతప్పి రహదారిపై పల్టీలు కొడుతూ బోల్తాపడింది.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. కారులో చిక్కుకున్న వారిని బయటకు తీసి, గాయపడిన నలుగురిని వెంటనే కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు సమాచారం.ప్రమాద సమయంలో కారులో డ్రైవర్‌తో పాటు మరికొందరు ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. జాతీయ రహదారిపై వాహనం బోల్తాపడటంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## టీపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా గోగుల నాగరాజు

**పెన్ పహాడ్, జూన్ 13 ( విజన్ ఆంధ్ర):**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో శనివారం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ పంచాయతీసెక్రటరీస్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా గోగుల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఈయన పెన్ పహాడ్ మండల కేం ద్రంలో పంచాయతీ కార్య దర్శిగా విధులు నిర్వహిస్తు న్నారు. తన విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, మండల వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నాగరాజు.. నేడు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల తోటి మండల పంచా యతీ కార్యదర్శులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు గోగుల నాగరాజు మాట్లాడుతూ.. తనపై నమ్మ కంతో జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తోటి పంచాయతీ కార్యదర్శులకు, సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోనిపంచాయతీ కార్యదర్శులసమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముం దుంటానని హామీ ఇచ్చారు. అందరినీ కలుపుకుంటూ సంఘం బలోపేతానికి, హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశా రు. ఆయన నాయకత్వంలో జిల్లా అసోసియేషన్ మరింత ముందుకు సాగు తుందని తోటి కార్యదర్శులు ఆశాభావం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పల్లె దావఖానాకు తాళం
### సక్రమంగా విధులు నిర్వహించని వైద్య సిబ్బంది

**గట్టుపల్, జూన్ 13 (విజన్ ఆంధ్ర )**



పేదలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ పల్లె దావఖానాలు క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. మర్రిగూడ మండలం అంతంపేట సబ్‌సెంటర్‌లో ఉదయం 11 గంటలు దాటినా తాళాలు తెరుచుకోకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సేవలు అందించాల్సి ఉండగా, వారంలో కేవలం ఒకటి రెండు రోజులు మాత్రమే కేంద్రం తెరుచుకుంటోందని గ్రామస్థులు ఆరోపిస్తు న్నారు. ఎంఎల్హెచ్‌పీలు కూడా నిర్ణీత సమయాలకు విధులకు హాజరు కావడం లేదని విమర్శిస్తున్నారు.దీంతో వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు ప్రాథమిక వైద్య సేవల కోసం ఎదురుచూడాల్సి వస్తుండగా, అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి అధిక ఖర్చులు భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక వైద్యాధికారుల పర్యవేక్షణ లోపమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపిస్తున్న గ్రామస్థులు, విధులకు గైర్హాజరవుతున్న సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, పల్లె దావఖానాల్లో సక్రమ వైద్య సేవలు అందేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కోరుతున్నారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

**తుర్కపల్లి, జూన్ 13(విజన్ ఆంధ్ర )**



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి తల్లి మాజీ సర్పంచ్ సోక్కుల యశోదమ్మ మరణించడంతో ఆయన కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం పరామర్శించారు .ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, సర్పంచులు బద్దు నాయక్ ,చిన్న నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రాగుల లతా మహేష్, నాయకులు గుంటి శ్రీశైలం, తుపాకీ బాలరాజు, గురు బాలరాజు, భాస్కర్ నాయక్ ,రామోజీ నాయక్ ,రాజేష్ నాయక్, కనకయ్య, మోహన్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు

